నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

బండ్లగూడ, జూలై 19: హైదర్షాకోట్ విద్యుత్ ఫీడర్లో మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారి ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 11 నుంచి 11.30 గంటల వరకు వెంకటేశ్వరకాలనీ, డైమాండ్ వ్యాలీ, ప్రశాంతినగర్, తిరుమల గార్డెన్, రాధా రియాల్టీ, పావని హార్మొని విల్లాస్, పద్మశ్రీ హిల్స్, ఉదయం 11.30 నుంచి 12 గంటల వరకు స్నేహిత హిల్స్, పిఅండ్టీ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

కాటేదాన్ పరిధిలో..

మైలార్‌దేవ్‌పల్లి: కాటేదాన్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. గాయత్రీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1 నుంచి 1.30 గంటల వరకు గాయత్రి లేన్, గణేశ్‌నగర్, అమ్మగ్రాండ్, పయోనీర్ స్కూల్, బాబా టెంట్‌హౌజ్, కాటేదాన్ ఫీడర్-3లో లేన్ ఇండస్ట్రియల్ ఏరియా ప్రాంతాల్లో కోత ఉంటుందన్నారు. మరమ్మతుల కారణంగా కోతలు విధిస్తున్నామని వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

మెట్రో స్టేషన్‌లో సెల్ ఫోన్ చోరీ

వెంగళరావునగర్, జూలై 19: అమీర్‌పేట్ మెట్రో స్టేషన్ లో ఓ ప్రయాణికుడి సెల్‌ఫోన్ చోరీకి గురైంది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. కూకట్‌పల్లి అల్విన్ కాలనీకి చెందిన ప్రైవేటు ఉద్యోగి పీఎస్ సుబ్రహ్మణ్యం(44)గురువారం ఉదయం అమీర్‌పేట మెట్రో స్టేషన్‌కు వచ్చారు. అక్కడి నుంచి రాయదుర్గంకు మెట్రోలో ప్రయాణించారు. రైలు దిగిన తర్వాత చూస్తే జేబులోని సెల్‌ఫోన్ కనిపించలేదు. తన పోన్ చోరీకి గురైనట్లు గ్రహించి బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు

- మొక్కలు పంపిణీ చేసిన నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారం అన్నపూర్ణ
- వన మహోత్సవంలో భాగంగా కస్తూర్బా పాఠశాలలో మొక్కలు పంపిణీ

వన మహోత్సవంలో పాల్గొన్న నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ

మణికొండ, జూలై 19: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవంలో ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని నార్సింగి మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ పిలుపునిచ్చారు. 6, 8, 10, 15వ వార్డుల్లో వన మహోత్సవంలో భాగంగా ఆయా ప్రాంతాల్లో మొక్కలు నాటడంతో పాటు స్థానికులకు ఉచితంగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ విజయ్‌బాబు, కౌన్సిలర్లు శ్రీకాంత్, ప్రవీణ్, లంకల పద్మ, కమిషనర్ టి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డి.నర్సింహ్మరాజు, ఏఈ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ అస్లాంబిన్ అబ్దుల్లా, కోఆప్షన్ సభ్యుడు మలాకీరత్నం

కస్తూర్బా పాఠశాలలో..

బండ్లగూడ: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని కార్పొరేటర్ అస్లాంబిన్ అబ్దుల్లా అన్నారు. వన మహోత్సవంలో భాగంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కస్తూర్బా బాలికల పాఠశాలలో కోఆప్షన్ సభ్యులు మాలాకీ రత్నంతో కలిసి బాలికలకు మొక్కలను పంపిణీ చేశారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్తు తరాల వారికి ఎంతో మేలు చేస్తాయని ఈ సందర్భంగా తెలిపారు.

ఆపదలో ఆపద్బాంధు సీఎంఆర్ఎఫ్

జూబ్లీహిల్స్, జూలై 19: సీఎంఆర్ఎఫ్ పథకం ఆపదలో ఆపద్బాంధుగా నిలుస్తుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. శుక్రవారం యూసుఫ్‌గూడ డివిజన్ ప్రవంతినగర్ వార్డు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మల్లిక రూ.36,500, ఖలీముద్దీన్‌కు రూ.39 వేల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, నర్సింగ్‌దాస్, బసవరాజు, బండిరాజు, బాబి, అజర్, గణేశ్, అమ్మాజీ, ప్రసన్న, సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

డ్రోన్ పిచికారీతో దోమలకు చెక్


దోమల లార్వాను నిర్వీర్యం చేసే డ్రోన్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సంగీత

బండ్లగూడ, జూలై 19: దోమల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ తెలిపారు. శుక్రవారం మూసీ నదిలో అత్తాపూర్ కార్పొరేటర్ సంగీ తగౌరీశంకర్ ఆధ్వర్యంలో యాంటీ లార్వా మందును డ్రోన్ ద్వారా పిచికారి చేయించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన డీసీ మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణను పరిశుభ్రతగా ఉంచుకోవాలని సూచించారు. అధికారులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సామాజికవేత్త మేడం మధు, లక్ష్మి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు షిరి నీవన్, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

లక్ష్మీనగర్‌లోని పార్కును పరిశీలిస్తున్న వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి, అధికారులు

మణికొండ, జూలై 19: అభివృద్ధి పనులు సకాలంలో పూర్తిచేయాలని మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం 13వ డివిజన్‌లో పర్యటించారు. లక్ష్మిగూడలోని పార్కు పనులతో పాటు క్రికెట్ గ్రౌండ్‌ను పరిశీలించారు. పార్కును అధునాతన పద్ధతిలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే క్రికెట్ గ్రౌండ్‌లోని బండరాళ్లను తొలగించి క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సంజీవరెడ్డి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రమేశ్, రవికాంత్‌రెడ్డి, కాంట్రాక్టర్ కట్ట బ్రహ్మన్న, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చన

హిమాయత్‌నగర్‌లోని టీటీడీలో జరిగిన కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

హిమాయత్‌నగర్, జూలై 19: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్‌లోని టీటీడీ కల్యాణ మండపంలో ఉచిత సామూహిక కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. ఆషాఢ మాస రెండో శుక్రవారం సందర్భంగా భక్తులకు మహాలక్ష్మి అమ్మవారి విగ్రహంతో పాటు వివిధ పూజ సామగ్రి ఉచితంగా పంపిణీ చేశారు. నగర నలుమూలల నుంచి మహిళలు విచ్చేసి కుంకుమార్చనలో పాల్గొన్నారు.

సమస్యలపై డిప్యూటీ సీఎంకు వినతిపత్రం

మణికొండ, జూలై 19: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం కలిశారు. రాజేంద్రనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జి, మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్ ఆధ్వర్యంలో ఆయనకు మున్సిపాలిటీతో ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలపై వినతిపత్రం అందజేసి వివరించారు. మున్సిపాలిటీలో జనాభాకు అనుగుణంగా ఏరియా ఆసుపత్రి, సబ్ స్టేషన్, జూనియర్ కళాశాల, అగ్రిమాపక కేంద్రం మంజూరు చేయాలని కోరారు. గతంలో ఆగిపోయిన ఇబ్రహీంబాగ్, నెక్నాంపూర్ చెరువు పనులు తిరిగి ప్రారంభించాలన్నారు. ఇబ్రహీంబాగ్ చెరువు అభివృద్ధి జరిగితే దోమల బెడద తీరుతుందని వివరించి వినతిపత్రం సమర్పించామన్నారు. అన్ని విషయాలపై సమీక్ష నిర్వహించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ పార్టీ అధ్యక్షుడు జితేందర్, కౌన్సిలర్ లక్ష్మినారాయణ, కోఆప్షన్ సభ్యుడు తాజ్, సీనియర్ నాయకులు ముత్యాలు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్ తదితరులున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం


సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

మణికొండ, జూలై 19: నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నేత సీతారాం ధూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్ అధ్యక్షతన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. పార్టీ ఆదేశాల ప్రకారం మణికొండలో బూత్‌స్థాయి కమిటీల నుంచి పైస్థాయి వరకు పుననిర్మాణం గురించి సముచిత నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అప్పటి వరకు అనుభవజ్ఞులైన సీతారాం ధూళిపాళను పార్టీకి పెద్ద దిక్కుగా వ్యవహరించాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అందరిని కలుపుకొని ముందుకు వెళ్లా.. పార్టీ బలోపేతంతో పాటు ప్రజల అభివృద్ధికి పాటుపడతానని ఆయన అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వసంత్‌రావు చౌహాన్, ఆలస్యం నవీన్‌కుమార్, సీనియర్ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, డి.నర్సింగ్ రావు, అందె లక్ష్మణ్‌రావు, రాజేంద్రప్రసాద్, బాల్‌రెడ్డి, శ్రీకాంత్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, షేక్ ఆరిఫ్, రామసుబ్బారెడ్డి, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, లతాగౌడ్, సురేఖ, విజయలక్ష్మి, మహేశ్, బాబు, శ్రీనాథ్, దిలీప్, కిరణ్, భాను, బాలాజీ, తిరుపతి, ఎల్లస్వామి, శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్‌లకు కనీస వేతనాలివ్వాలి



హిమాయత్‌నగర్ ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న బాల్‌రాజ్

హిమాయత్‌నగర్, జూలై 19: కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలను పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ కార్మిక వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24 నుంచి నిరసన చేయాలని కార్మికులకు ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.ప్రేంపావని, కె.యేసురత్నం, రాష్ట్ర కార్యదర్శులు ఎన్.కరుణకుమారి, ఓమయ్య, నరాటి ప్రసాద్, బి.వెంకటేశం, ఎండీ ఇమ్రాన్, ఎస్.విలాస్, ఓరుగంటి యాదయ్య, రాములు, ప్రవీణ్‌కుమార్, రమేశ్, కమతం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్లూమ్ ఎక్స్‌పో ప్రారంభం

వెంగళరావునగర్, జూలై 19: చేనేతకళాకారుల శ్రమ వెలకట్టలేనిదని సినీనటి రాశి అన్నారు. శుక్రవారం శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయినిగమాగమంలో బెంగాల్ హ్యాండ్లూమ్ ఆర్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్లూమ్ ఎక్స్‌పో 2024 వస్త్ర ప్రదర్శనను నిర్వాహకులు సోమనాథ్,అభిజిత్‌తో కలిసి సినీనటి రాశి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ స్టాల్స్‌లో కొలువుదీరిన చేనేత వస్త్రాలు పరిశీలించారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 25 వరకు ప్రదర్శన కొనసాగుతుందన్నారు.

కాలేజీ బస్సు డ్రైవర్‌కు గుండెపోటు

విద్యార్థులను కాపాడి మృత్యువొడికి

డ్రైవర్ రాజు

బండ్లగూడ, జూలై 19: కాలేజీ బస్సు నడుపుతున్న డ్రైవర్‌కు గుండెనొప్పి రావడంతో బస్సును పక్కకు నిలిపి స్టీరింగ్‌పై ఒరిగాడు. వెంటనే అతనిని స్థానిక ఆస్పత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించారు. అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించారు. ఈ ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. శంషాబాద్ మండలం సుల్తాన్‌పూర్‌కు చెందిన రాజు వర్డ్ మాన్ కళాశాల బస్సు డ్రైవర్. రోజు మాదిరిగానే శుక్రవారం ఉదయం విద్యార్థులను తీసుకొని శివరాంపల్లి మీదుగా శంషాబాద్ కళాశాలకు వెళ్తున్నాడు. శివరాంపల్లి పిల్లర్ నంబర్ 287వద్దకు రాగానే అతడికి గుండెనొప్పి వచ్చింది. డ్రైవర్ రాజు అప్రమత్తంగా వ్యవరించి, బస్సును పక్కకు నిలిపి స్టీరింగ్‌పైనే తనువుచాలించాడు. విద్యార్థులు,స్థానికుల సహాయంతో అక్కడే ఉన్న ఆస్పత్రిలో చేర్చించగా, ఫలితం లేకపోయింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆస్పత్రి వద్దకు చేరుకొని కన్నీరుమున్నీరయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

హిమాయత్‌నగర్, జూలై 19: రాష్ట్ర వ్యాప్తంగా రూ.8వేల కోట్లకుపైగా పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొత్తం బకాయిలను ఏకకాలంలో విడుదల చేయాలన్నారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి విడుదల చేయకపోవడంతో డిగ్రీ, పీజీతోపాటు వివిధ కోర్సులను చదివిన విద్యార్థులను పలు కాలేజీ యాజమానులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. హాస్టల్స్‌లో మౌలిక వసతులను కల్పించేందుకు తీసుకోవాలని కోరారు.

డిపో మేనేజర్ బ్యాగుకు అప్పగింత

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 19: బస్సులో ఓ ప్రయాణికుడు బ్యాగును మరచిపోయాడు. గమనించిన మరో ప్రయాణికుడు కుర్మయ్య కిరణ్ ఆర్టీసీ అధికారులకు బ్యాగును అప్పగించారు. మైలార్‌దేవ్‌పల్లి బీజేపీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు కుర్మయ్య కిరణ్ శుక్రవారం బస్సులో మహబూబ్‌నగర్ వెళ్తున్నాడు. ఈ క్రమంలో ప్రయాణికుడు బ్యాగును మరచిపోవడంతో వెంటనే బస్ కండక్టర్‌ను కలిసి విషయం చెప్పారు. అనంతరం జడ్చర్ల డిపో మేనేజర్ జైరాంకు బ్యాగ్‌ను అప్పగించారు. డిపో మేనేజర్ కిరణ్‌ను అభినందించారు.

బ్యాగ్‌ను జడ్చర్ల డిపో మేనేజర్‌కు అప్పగిస్తున్న కుర్మయ్య కిరణ్

పేదలపై జులుం ప్రదర్శిస్తారా!

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే గోపీనాథ్

జీహెచ్ఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ రాజేంద్రనాయక్‌ను కలిసి బాధితుల పక్షాన ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

జూబ్లీహిల్స్, జూలై 19: పేదలు నివాసించే బోరబండ, రహ్మత్‌నగర్, ఎర్రగడ్డ డివిజన్లలో టౌన్ ప్లానింగ్ అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం జీహెచ్ఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ రాజేంద్రనాయక్‌ను కలిసి బాధితుల పక్షాన ఫిర్యాదు చేశారు. ఆయా ప్రాంతాల బస్తీల్లో 50 గజాల నిర్మాణాలకు కూడా నోటీసులు పంపుతున్నారని తెలిపారు. పేదలపై ప్రతాపం చూపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

దళిత సంక్షేమానికి నిధులు కేటాయించాలి

హిమాయత్‌నగర్, జూలై 19: రాష్ట్రంలోని దళితుల జీవితాల్లో మార్పు తీసుకు వచ్చేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి వారి సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి నగర అధ్యక్షుడు ఆరుట్ల రాజుకుమార్ కోరారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పౌరులకు న్యాయం, స్వేచ్ఛ, హక్కులు, సమానత్వాన్ని అందిస్తున్న రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎన్నికల ముందుకు కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ ఆయన చేశారు.

వైద్య రంగంలో డాక్టర్ కిషన్ సేవలు వెలకట్టలేనివి

ఖైరతాబాద్, జూలై 19: వాసవి హాస్పిటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ పి. కిషన్ వైద్య రంగానికి అందించిన సేవలు వెలకట్టలేనివని ప్రముఖ వ్యాపారవేత్త పొద్దుటూరి విరేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం లక్డీకాపూల్‌లోని వాసవి ఆస్పత్రి వ్యవస్థాపక వేడుకలు చైర్మన్ గొరిశెట్టి చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. విరేశ్వర్‌రావు మాట్లాడుతూ.. పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో ఆస్పత్రిని స్థాపించారన్నారు. ఉత్తమ సేవలందించిన వైద్యులు, నర్సులను సత్కరించచారు. టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, హస్పిటల్ గౌరవ చైర్మన్ గంజి రాజమౌళిగుప్తా, ప్రధాన కార్యదర్శి కొండ్లె మల్లికార్జున్, కోశాధికారి సి.రఘునందన్ పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సూర్యరావు

శంషాబాద్ రూరల్, జూలై 19: మానవ అక్రమ రవాణాను అరికట్టాలని అసిస్టెంట్ డీఆర్డీవో సూర్యరావు తెలిపారు. శుక్రవారం శంషాబాద్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ రంగారెడ్డి జిల్లా(శంషాబాద్) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు మానవ అక్రమ రవాణా నిర్మూలనపై శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలన చేయాలని సూచించారు. ప్రతిరోజు ఎంతో మంది యువతులు, మహిళలు రవాణాతో పాటు పేద, మధ్య తరగతివారు, ఉద్యోగం, ప్రేమపెళ్లి, సినిమా అవకాశాల పేరుతో మోసాలకు గుతున్నట్లు చెప్పారు. గ్రామాల నుంచి తీసుకొచ్చి పట్టణాల్లో వ్యభిచార వృత్తిలో దించుతున్నట్లు పేర్కొన్నారు. ఫోన్స్ ద్వారా కూడా ట్రాఫ్ చేసి బ్లాక్ మెయిల్ చేసి అక్రమ రవాణా చేస్తున్నట్లు చెప్పారు. శంషాబాద్ ఏపీఎం అహల్య మాట్లాడుతూ.. మండలంలోని వీవోఏలు మానవతా దృక్పథంతో ఆలోచించి గ్రామాల్లో మహిళలకు స్థానిక పాఠశాలలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజ్వల సంస్థ కోఆర్డినేటర్ సురేశ్‌కుమార్ మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా నిర్మూలన కోసం 28 ఏండ్ల నుంచి పనిచేస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు 28,600మంది మహిళలను కాపాడామని చెప్పారు. సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు రాఘవదేవి, ప్రజల సంస్థ ప్రతినిధి అనిల్, మితాలిరాజ్, వీవోఏలు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి కృషి చేయాలి

కార్పొటర్ నివాసంలో డ్రైడే..

బండ్లగూడ, జూలై 19: సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కార్పొరేటర్లు శ్రీలత సురేశ్‌గౌడ్ పేర్కొన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డ్రైడే.. డ్రైడే కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ శ్రీలతసురేశ్‌గౌడ్ తన ఇంట్లోని మొక్కల కుండీలను శుభ్రం చేశారు. కుండీల్లో ఉన్న నీరును తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ తమ తమ ఇండ్లలోని మొక్కల కుండీలతో పాటు నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో శుభ్రం చేసుకోవాలని సూచించారు.

బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు

మణికొండ, జూలై 19: బోనాల ఉత్సవాలకు దేవాలయాల వద్ద అభివృద్ధి పనులను ముమ్మరంగా చేపడుతున్నామని మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి అన్నారు. 13వ వార్డులోని పోచమ్మ దేవాలయాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ఈనెల 28న జరగబోయే బోనాల పండుగ సందర్భంగా వివిధ పనులను చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో మణికొండ దేవాలయ కమిటీ చైర్మన్ సి.రాజేందర్‌గౌడ్, సి.బీరప్ప, నవజ్యోతి యువజన సంఘం అధ్యక్షుడు రవికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతీకార రాజకీయాలకు కేరాఫ్ బీజేపీ

శంషాబాద్ రూరల్, జూలై 19: ప్రతిపక్ష పార్టీల అణిచివేత కోసమే బీజేపీ ప్రతీకార రాజకీయాలు చేస్తుందని ఆమ్‌ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి దిలీప్ పాండే అన్నారు. శుక్రవారం ఢిల్లీ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనకు పార్టీ నాయకులు స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్, కోర్ కమిటీ సభ్యులు బుర్రా రాములుగౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ, నర్సింగ్, జావీద్, రమేశ్‌తో పాటు పలువురు ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, R.R. DIST AT: CHEVELLA
O.S.No.: 211 of 2023
Between:
M.VINOD KUMAR ... Plaintiff
AND
M.MAHESH & others ... Defendants
To,
M.VAMSHI S/o. Balraj, R/o. H.No. 4-2-181, Gayatthri Nagar Colony, Road No. 10, Bandlaguda Jagir Village, Gandipet Mandal, R.R. District ...Defendant No.3
SUMMONS
The above plantiff has filed a suit for perpetual injunction against the Defendants The above case is posted on **05-8-2024** for your appearance. Hence are hereby required to appear in person or through your pleader on the above said date by 10:30 AM before the said Hon'ble Court, failing which the above matter will be heard and deciding accordingly as per law.
(By Order of the Court)
Sd/- **Gangadhar Patil**
Advocate,
Flat No.305, 3rd Floor Salwa Complex Core Hospital lane, Upperally, Hyderabad-048.